క్లుప్తంగా

నేడు బస్సుపాసుల పంపిణీ

మంచిర్యాలఅర్బన్: మంచిర్యాల బస్‌స్టేషన్ వద్ద ఈ నెల 5న దివ్యాంగులకు ఉచితంగా బస్సు పాసుల పంపిణీ జరుగుతుందని డీఎం రవీంద్రనాథ్ తెలిపారు. మమత ఆధ్వర్యంలో పంపిణీ చేసే పాసుల పంపిణీకి దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఫొటో, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలను తీసుకుని ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు బస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రం వద్దకు రావాలన్నారు. అంగవైకల్యం–40శాతం, మూగ, చెవుడు, కంటి చూపు 100శాతం ఉన్నవారు అర్హులన్నారు.

కళాయాత్ర ముగింపు పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ సభ్యులు

మంచిర్యాలటౌన్: జిల్లాకు చెందిన కళాకారుడు వేల్పుల పోచం మొట్టమొదటి సారిగా కళాయాత్ర పేరుతో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన యాత్ర ఈ నెల 7వ తేదీన ముగియనుంది. ఈ సందర్భంగా ముగింపు పోస్టర్లను జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. తమిళనాడులోని కన్యాకుమారి వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ముగింపు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అచ్చిబాబు, రమేశ్, డాక్టర్ శ్రీనివాస్, ముత్యం శ్రీనాథ్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, సత్యం, చంద్రకాంత్, మార్కండేయులు, దాసరి వెంకటేశ్వర్లు, మోహన్, గణపతి రెడ్డి, తూండ్ల సాగర్ యాదవ్, బోయిని మోహన్ యాదవ్, బండి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైద్యఖర్చులకు మిత్రుల ఆర్థిక సాయం

దండేపల్లి: మండల కేంద్రానికి చెందిన వేమునూరి సత్యనారాయణ భార్య కమల ఉపాధిహామీ పనికి వెళ్లివస్తుండగా ట్రాలీ బోల్తాపడటంతో తీవ్రంగా గాయపడింది. దీంతో ఆమె వైద్యఖర్చులకు సత్యనారాయణ చిన్ననాటి మిత్రులు, దండేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల 1988–89 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు రూ.32వేలు ఆర్థిక సాయాన్ని మంగళవారం అందించారు. వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతుండటంతో మిత్రులందరూ కలిసి తమవంతుగా ఈ సాయాన్ని అందించినట్లు తెలిపారు.

ముగిసిన క్రికెట్ పోటీలు


విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న ముస్తఫా

దండేపల్లి: మండలంలోని తాళ్లపేటలో వారం రోజుల నుంచి జరుగుతున్న విలేజ్ స్థాయి క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి. పోటీల్లో గెలుపొందిన విజేతలకు గ్రామానికి చెందిన ముస్లిం నాయకుడు ముస్తాఫా నగదు బహుమతులు అందించారు. విన్నరప్‌కు రూ.5వేలు, రన్నరప్‌కు రూ.2వేల నగదు అందించారు. కార్యక్రమంలో క్రీడాకారులు షరీఫ్, మన్సూర్, ముస్తఫా, సల్లూ, రాకేష్, వంశీ, ఆఫ్రోజ్, మహేష్ పాల్గొన్నారు.

10లోపు అడ్మిషన్ తీసుకోవాలి

మందమర్రిరూరల్: స్థానిక మోడల్ స్కూల్లో 6, 7తరగతులతో పాటు ఇంటర్మీడియెట్‌లో ఎంపికై న విద్యార్థులు ఈ నెల 10వ తేదీలోపు అడ్మిషన్ తీసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకవేళ 10వ తేదీ లోపు ఏదైనా కారణంచేత అడ్మిషన్ పొందకుంటే, వారి ఎంపిక రద్దు చేసి మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా లిస్టులో ఉన్నటువంటి తదుపరి విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు, ఈ విషయాన్ని ఎంపికై న విద్యార్థులు గమనించాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

బీజేపీ శ్రేణుల సంబురాలు


సంబురాల్లో బీజేపీ నాయకులు

జన్నారం: ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానం బీజేపీ కైవసం చేసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం జన్నారం మండల కేంద్రంతో పాటుగా, కలమడుగు గ్రామంలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కలమడుగులో బీజేపీ నాయకుడు బొంతల మల్లేశ్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి, సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ ఆధిక్యం

- రెండోస్థానంలో బీజేపీ
- మూడోస్థానంకు పరిమితమైన బీఆర్ఎస్
- ప్రభావం చూపని ఇతర పార్టీలు, స్వతంత్రులు

మంచిర్యాలటౌన్: పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి జరిగిన ఎన్నికల్లో 42మంది అభ్యర్థులు పోటీ చేయగా, మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీకే ప్రజలు పట్టం కట్టారు. మంచిర్యాల నియోజకవర్గంలో మొదటి రౌండ్ నుంచి కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం కనబరిస్తే, రెండో స్థానంలో బీజేపీకి, మూడోస్థానంలో బీఆర్ఎస్‌కి ఓట్లు పడ్డాయి. ఇతర పార్టీల అభ్యర్థులతో పాటు, స్వతంత్రుల ప్రభావం అంతంత మాత్రమే ఓట్లు సాధించారు. జిల్లా వ్యాప్తంగా మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు 1,95,747 ఓట్లు, బీజేపీకి 1,26,068 ఓట్లు, బీఆర్ఎస్‌కు 70,810ఓట్లు వచ్చాయి. 69,679ఓట్ల మెజారిటీని కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌పై సాధించారు.

☞మంచిర్యాల నియోజకవర్గంలో 287 పోలింగ్ కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణకు 79,101 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌కు 59,716 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు 21614 ఓట్లు వచ్చాయి. ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులందరికి కలిపి 8,256 ఓట్లు రాగా, నోటాకు 904 ఓట్లు వచ్చాయి. మొత్తంగా మంచిర్యాల నియోజకవర్గంలో 1,69,591 ఓట్లు పడగా, 19,385 ఓట్ల మెజారిటీ కాంగ్రెస్‌కు వచ్చింది.


కౌంటింగ్ కేంద్రంలో జిల్లా ఎన్నికల అధికారి సంతోష్

మంచిర్యాల నియోజకవర్గంలో రౌండ్ల వారీగా వచ్చిన ఓట్లు

అభ్యర్థులు	1వ	2వ	3వ	4వ	5వ	6వ	7వ	8వ	9వ	10వ	11వ	12వ	13వ	14వ	15వ	16వ	17వ	18వ	19వ	20వ	21వ	మొత్తం ఓట్లు
వంశీ (కాంగ్రెస్)	4627	3979	4208	5095	4825	4701	4182	4984	3760	3662	3615	3242	3159	4052	3041	3709	3540	2695	3418	3008	1599	79101
శ్రీనివాస్ (బీజేపీ)	2591	2480	2819	2867	2311	2923	2955	2219	2616	3355	3550	2929	4705	4322	4972	2851	2091	1733	2347	2095	985	59716
ఈశ్వర్(బీఆర్ఎస్)	670	808	685	853	1494	1079	1072	1368	1157	1009	588	677	1214	1269	1149	1258	1284	929	1236	1122	693	21614

బెల్లంపల్లి నియోజకవర్గంలో రౌండ్ల వారీగా వచ్చిన ఓట్లు

☞బెల్లంపల్లి నియోజకవర్గంలో 1,25,255 ఓట్లు నమోదు కాగా, అందులో కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణకు 57,157 ఓట్లు, 32,577 ఓట్లు బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌కు, 22,453 ఓట్లు బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు వచ్చాయి. బీజేపీ అభ్యర్థిపై కాంగ్రెస్ అభ్యర్థి 24,580ఓట్ల మెజారిటీని సాధించగా, బీఆర్ఎస్ అభ్యర్థి మూడో స్థానంకు పరిమితం అయ్యారు.

అభ్యర్థులు	1వ	2వ	3వ	4వ	5వ	6వ	7వ	8వ	9వ	10వ	11వ	12వ	13వ	14వ	15వ	16వ	17వ	మొత్తం
వంశీ (కాంగ్రెస్)	3499	4019	3190	4479	4354	3067	3505	4141	2758	3057	3154	3542	2524	3505	3739	3815	809	57157
శ్రీనివాస్(బీజేపీ)	1753	2060	1334	1707	1649	2897	3032	3231	3467	2151	2086	1840	1252	809	1349	1649	311	32577
ఈశ్వర్(బీఆర్ఎస్)	1590	1855	1538	1419	1448	1000	1231	1316	745	799	1104	1417	1371	1843	1557	1576	644	22453

చెన్నూర్ నియోజకవర్గంలో రౌండ్ల వారీగా వచ్చిన ఓట్లు

☞చెన్నూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థికి 59,489ఓట్లు, బీజేపీ అభ్యర్థికి 33,775ఓట్లు, బీఆర్ఎస్‌కు 26,743ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థిపై కాంగ్రెస్ అభ్యర్థి 25,714 ఓట్ల మెజారిటీని సాధించారు.

అభ్యర్థులు	1వ	2వ	3వ	4వ	5వ	6వ	7వ	8వ	9వ	10వ	11వ	12వ	13వ	14వ	15వ	16వ	17వ	మొత్తం
వంశీ(కాంగ్రెస్)	3770	3373	2978	3550	2970	3187	3925	4303	3214	3936	3640	3868	3909	3154	4709	4280	723	59489
శ్రీనివాస్(బీజేపీ)	3101	2687	1653	2384	1480	1889	2580	2638	1846	1638	1911	1300	2747	3025	1304	1738	342	33775
ఈశ్వర్(బీఆర్ఎస్)	1692	1663	1714	1733	1861	1790	2120	1498	1375	1213	1372	1957	1585	1328	1784	1250	324	26743


మందమర్రిలో టపాసులు కాలుస్తున్న నాయకులు


జైపూర్‌లో సంబురాలు జరుపుకుంటున్న నాయకులు


కాసిపేట: బైక్ ర్యాలీ తీస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

బెల్లంపల్లి/వేమనపల్లి/జైపూర్/కాసిపేట/భీమిని/మందమర్రిరూరల్/రామకృష్ణాపూర్/చెన్నూర్ :పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ విజయం సాధించడాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. ఉత్సాహంతో ఒకరి పై ఒకరు కుంకుమ చల్లుకుంటూ ర్యాలీ తీశారు. డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేశారు. జై కాంగ్రెస్, జైజై కాంగ్రెస్, ఎమ్మెల్యేలు వినోద్, వివేక్, ప్రేమ్ సాగర్‌రావులు జిందాబాద్ అంటూ పెద్ద పెట్టున కార్యకర్తలు నినదిస్తూ ఊరేగింపులు నిర్వహించారు. కాంగ్రెస్ కార్యాలయాల ఎదుట మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల శ్రేణులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.


ఆర్‌కేపీలో టపాసులు కాలుస్తున్న నాయకులు


బెల్లంపల్లి: ర్యాలీ తీస్తున్న కాంగ్రెస్ శ్రేణులు


చెన్నూర్ పట్టణంలో బాణాసంచా కాలుస్తూ...

కాంగ్రెస్ అభ్యర్థికి ఆదరణ

- చెన్నూర్ నియోజకవర్గంలో 25714మెజార్టీ

చెన్నూర్: నియోజకవర్గ ప్రజలు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఆదరించారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో వంశీకృష్ణ ఘన విజయం సాధించాడు. చెన్నూర్ నియోజకవర్గంలో 1,93,778మంది ఓటర్లు ఉండగా 1,32,787 ఓట్లు పోలయ్యాయి. బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు 26,743, కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ 59,489 ఓట్లు రాగా బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌కు 33,775ఓట్లు వచ్చాయి. చెన్నూర్ నియోజకవర్గంలో గడ్డం వంశీకృష్ణకు 25,714మెజార్టీ లభించింది. నియోజకవర్గంలో 17రౌండ్లు ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించారు. తొలి రౌండ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యం సాధించారు.

తండ్రి కంటే తనయునికి, తగ్గిన మెజార్టీ..

అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలలో గతేడాది నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో వివేక్ వెంకటస్వామి బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్‌పై 37,185మెజార్టీతో గెలుపొందారు. పార్లమెంట్ ఎన్నికలలో తనయుడు వంశీకృష్ణ బీజేపీ అభ్యర్థి కంటే 25,714మెజార్టీ రావడంతో తండ్రి వివేక్ కంటే తనయునికి 10వేల పైచిలుకు మెజార్టీ తగ్గింది.

నియోజకర్గంలో బీజేపీకి రెండో స్థానం..


విక్టరీ సింబల్ చూపిస్తున్న ఎమ్మెల్యే వివేక్

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 3375ఓట్లుతో మూడో స్థానంలో నిలిచింది. పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ 33,775ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలిచింది. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే పార్లమెంట్ ఎన్నికలలో నియోజకవర్గంలో బీజేపీ గణనీయంగా పుంజుకుంది. ఏడు నెలల వ్యవధిలోనే నియోజకవర్గంలో బీజేపీ బలమైన శక్తిగా అవతరించిందని విశ్లేషకులు అంటున్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు..

వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలుపొందడంపై చెన్నూర్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పొగుల సతీశ్, కాంగ్రెస్ నాయకులు తనుగుల రవికుమార్, వినయ్‌కుమార్, లడ్డూ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

బెల్లంపల్లి సెగ్మెంట్‌లో కాంగ్రెస్‌కు తగ్గిన మెజార్టీ

- అసెంబ్లీ ఎన్నికల కన్నా తగ్గిన కాంగ్రెస్ ఓట్ల బలం
- మెరుగైన ఓట్లను సాధించి రెండో స్థానంలో నిలిచిన బీజేపీ
- మూడో స్థానానికి పడిపోయిన బీఆర్ఎస్


భీమిని మండలం జన్కాపూర్‌లో ఎన్నికల ఫలితాలు వీక్షిస్తున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి: గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ భారీ ఆధిక్యతను సాధించి బీఆర్ఎస్ పార్టీపై విజయబావుటా ఎగుర వేయగా పార్లమెంట్ ఎన్నికలకు వచ్చేసరికి ఆ మెజార్టీని నిలుపుకోలేక పోయింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల కన్నా పార్లమెంట్ ఎన్నికల్లో దాదాపు 12,298ఓట్లను కాంగ్రెస్ కోల్పోయింది. పార్లమెంట్ ఎన్నికల్లో బెల్లంపల్లి నియోజకవర్గం నుంచి మొత్తం 1,25,255 ఓట్లు పోలు కాగా ఇందులో 838 ఓట్లు నోటాకు పడ్డట్లు అసెంబ్లీ నియోజకవర్గ సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఆరు నెలల వ్యవధిలోనే ఓటర్ల నుంచి వ్యతిరేకతను కాంగ్రెస్ చవిచూడాల్సి వచ్చింది. 2023 నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన గడ్డం వినోద్ బీఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్యపై జయకేతనం ఎగురవేశారు. వినోద్‌కు మొత్తం 82,217 ఓట్లు రాగా చిన్నయ్యకు 45,339 ఓట్లు పడ్డాయి. చిన్నయ్యపై వినోద్ 36,878 ఓట్ల మెజార్టీని తెచ్చుకుని సత్తాచాటారు. అయితే ప్రస్తుత ఎన్నికల్లో వినోద్ తమ్ముడి కుమారుడైన గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయాన్ని నమోదు చేసుకోగా బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కేవలం 57,157ఓట్లను మాత్రమే తెచ్చుకోగలిగారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్లతో పోల్చితే వంశీకృష్ణ బెల్లంపల్లి సెగ్మెంట్ నుంచి మెరుగైన ఓట్లను రాబట్టుకోలేక చతికిలపడటం చర్చనీయాంశమైంది.

క్రాస్ ఓటింగ్ కారణమా..?

అసెంబ్లీ ఎన్నికల్లో కలిసికట్టుగా వినోద్ విజయానికి కాంగ్రెస్ శ్రేణులు పాటుపడగా పార్లమెంట్ ఎన్నికల్లో గుట్టుగా కొందరు క్రాస్ ఓటింగ్ చేయించారనే విమర్శలు వచ్చాయి. ఎమ్మెల్యే వినోద్ వెన్నంటి ఉంటూనే ఏమాత్రం అనుమానం రాకుండా బీజేపీకి ఓట్లు వేయించినట్లు ప్రచారం జరిగింది. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత వినోద్ కొందరికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని, ఆయన గెలుపు కోసం ఎంతగానో కష్టపడినప్పటికీ తమను పట్టించుకోవడం లేదనే అక్కసుతో కొందరు ముఖ్య, ద్వితీయ శ్రేణి నాయకులు క్రాస్ ఓటింగ్ చేయించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ కారణంగానే అసెంబ్లీ ఎన్నికల కన్నా పార్లమెంట్ ఎన్నికల్లో బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు ఓట్ల మెజార్టీ తగ్గినట్లు కాంగ్రెస్ శ్రేణులు చర్చించుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

బీజేపీకి పెరిగిన ఓట్ల బలం..

నిర్మాణపరంగా బెల్లంపల్లి నియోజకవర్గంలో అత్యంత బలహీనంగా ఉన్న బీజేపీ పార్లమెంట్ ఎన్నికల్లో గణనీయమైన ఓట్లు తెచ్చుకుని సత్తా చాటింది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన అమురాజుల శ్రీదేవికి కేవలం 3,812ఓట్లు రాగా ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ భారీ ఓట్లు తెచ్చుకుని కాంగ్రెస్‌కు గట్టి పోటీని ఇచ్చింది. బీజేపీ ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్‌కు ఏకంగా 32,577ఓట్లు వచ్చాయి. అంత మొత్తంగా ఓట్లు రాబట్టుకుని కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ మెజార్టీకి శ్రీనివాస్ గండి కొట్టారు. పెద్దపల్లి ఎంపీ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికినీ బెల్లంపల్లి నియోజకవర్గంలో ఓటర్ల అభిమానాన్ని చూరగొనడంలో బీజేపీ విజయం సాధించిందనే చెప్పాలి. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే, పార్లమెంట్ ఎన్నికల్లో 28,765 ఓట్ల ఆధిక్యతను బీజేపీ సొంతం చేసుకోవడం గమనార్హం .

మూడో స్థానంలో బీఆర్ఎస్..

అసెంబ్లీ ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పరాజయం పాలైంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్న బీఆర్ఎస్, పార్లమెంట్ ఎన్నికలకు వచ్చేసరికి మరో మెట్టు దిగజారింది. మూడో స్థానానికి పడిపోయింది. బీఆర్ఎస్‌ను వెనక్కి నెట్టేసి బీజేపీ రెండో స్థానాన్ని సొంతం చేసుకుంది. కాగా కాంగ్రెస్ శ్రేణుల మాదిరిగానే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ శ్రేణులు కొందరు బీజేపీ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. మరో పక్క ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చరిష్మా కమలం గుర్తుకు ఓట్లను తెచ్చిపెట్టినట్లుగా పరిశీలకులు పేర్కొంటున్నారు. ఈ కారణంగానే బెల్లంపల్లి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ భారీ ఓట్లను తెచ్చుకున్నట్లు చర్చించుకుంటున్నారు. గట్టి పోటీని ఇస్తుందనుకున్న బీఆర్ఎస్, అసెంబ్లీ ఎన్నికల కన్నా 22,946ఓట్లను నష్టపోయి చతికిలపడింది.

అటెన్షన్ ప్లీజ్..

గొల్లవాగు కాలువలో వ్యర్థాలు తొలగించరా..?



భీమారం: మండల కేంద్రంలోని గొల్లవాగు ప్రాజెక్ట్ ద్వారా సాగునీరందించే ప్రధాన కాలువలో వ్యర్థాలు నిండిపోయాయి. ఇప్పుడు నీటి సరఫరాకు విరామం ఉన్నందునా కాలువలో ఉన్న చెత్త వ్యర్థాలను తొలగించాలని రైతులు కోరుతున్నారు. ఏటా కాలువలు శుభ్రం చేస్తే, అనుకున్న స్థాయిలో సాగునీరు అందించే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. యుద్ధ ప్రాతిపదికపై జేసీబీల ద్వారా వ్యర్థాలు తొలగించాలని రైతులు కోరుతున్నారు.

సంబంధిత అధికారి: శశాంక్‌రెడ్డి, గొల్లవాగు ప్రాజెక్ట్ ఏఈ
ఫోన్ నంబర్: 95052 89404

లోక్‌సభ ఫలితాలు ఇళ్లల్లోనే...

మంచిర్యాలరూరల్ (హాజీపూర్): లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ప్రజానికాన్ని ఆశ్చర్యానికి గురిచేశాయి. మంగళవారం లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టగా తాజా ఫలితాలను టీవీల్లో ఎప్పటికప్పుడు చూసేందుకు గాను అంతా ఇళ్లల్లోనే ఉండిపోయారు.